క్లుప్తంగా

ఎరువుల దుకాణాల తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

దొర్నిపాడు: మండల కేంద్రంలోని రసాయన ఎరువుల దుకాణాలను విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు సిద్దయ్య, ప్రవీణ్‌కుమార్, ఎన్టీఆర్ జిల్లా ఏడీఏ శ్రీనివాసులు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు రసాయన ఎరువులు, పురుగు మందులు, రికార్డులను పరిశీలించారు. కోవెలకుంట్ల ఏడీఏ సుధాకర్, ఏఓ సునీత ఉన్నారు.

బీకాం జనరల్ కోర్సును కొనసాగించాలి

నంద్యాల(న్యూటౌన్): ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్సును కొనసాగించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎండీ రఫీ సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్సును తొలగించి ప్రైవేటు డిగ్రీ కళాశాలలో కొనసాగించడం తగదన్నారు. ఇంటర్మీడియెట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. డిగ్రీ కోర్సును ఎత్తివేస్తున్న నిర్ణయాన్ని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని, నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు.

వ్యాధులతో జాగ్రత్త

చాగలమర్రి: డెంగీ, డయేరియా, మలేరియా, చికెన్‌గున్య తదితర వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముత్యాలపాడు పీహెచ్‌సీ వైద్యాధికారిణి తస్లీమా సుల్తానా తెలిపారు. సోమవారం చింతలచెరువు గ్రామంలో ప్రజలకు సీజనల్ వ్యాధులపై తీసుకోవలసిన జాగ్రత్తలపై ర్యాలీ నిర్వహించి, అవగాహన కల్పించారు. ఆరోగ్య విస్తరణ అధికారి జి.వేంకటేశ్వర్లు, కేవీ. సుబ్బరాయుడు, సీహెచ్ఓ కృష్ణమ్మ, ఏఎన్ఎం వేదావతి పాల్గొన్నారు.

'ప్రజావేదిక'కు అధికారుల డుమ్మా

ఉయ్యాలవాడ : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి పలు శాఖల అధికారులు డుమ్మాకొట్టారు. తహసీల్దార్ వెంకటరమణ, ఏపీఎం దాసు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, వ్యవసాయాధికారి రాజేంద్రకుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఫణీకృష్ణ మాత్రమే హాజరయ్యారు. వైద్యం, పంచాయతీరాజ్, ఉద్యానవనం, ఆర్టీసీ, కేసీ కెనాల్, ఆర్అండ్‌బీ, హౌసింగ్ తదితర శాఖల అధికారులు హాజరు కాలేదు. అధికారులు లేకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.

దుకాణంలో చోరీ

ఆళ్లగడ్డ: పట్టణంలోని ఇనుప దుకాణంలో చోరీ జరిగిందని ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. టీబీ రోడ్డులోని శ్రీ సదాశివ ఇనుప దుకాణం నిర్వాహకులు ఆదివారం రాత్రి వ్యాపారం ముగించుకుని దుకాణం మూసి ఇంటికి వెళ్లారు. సోమవారం ఉదయం దుకాణం తెరిచేందుకు వచ్చిన గుమస్తా షట్టర్ తాళాలు పగులగొట్టి ఉండటం గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఎస్ఐ వెళ్లి పరిశీలించారు. దుకాణంలోనున్న రూ.40 వేల నగదు,మూడు వన్ గ్రామ్ కాయన్లు చోరీకి గురయ్యాయని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చెప్పారు.

ఆడపిల్లల చదువు సమాజానికి వెలుగు

గోస్పాడు: ఆడపిల్లల చదువు సమాజానికి వెలుగు లాంటిదని సీడీపీఓ పద్మావతి అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కుమారి ఆధ్వర్యంలో సోమవారం భేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆడపిల్లలపై చిన్నచూపు, చులకన భావం సరికాదన్నారు. తల్లిదండ్రులు ఆడపిల్లలను చదువుపై ప్రోత్సహించాలని చెప్పారు.

నంద్యాల(అర్బన్): బాలికల చదువు ఇంటికి, సమాజానికి వెలుగులాంటిదని ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు సీడీపీఓ చంద్రకళ తెలిపారు. స్థానిక సెయింట్ జోసెఫ్ పాఠశాలలో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ బ్రహ్మంనాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరు కుమార్తెలు ఉండి ఆపరేషన్లు చేయించుకున్న ఐదుగురు ఉపాధ్యాయినులను సన్మానించారు. ఎంఈఓ-2 శివరాంప్రసాద్, సూపర్‌వైజర్లు నజీరా, సుజాత పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

దొర్నిపాడు: స్థానిక ప్రాథమిక(స్పెషల్) పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు రాజా దస్తగిరి, రామనందకిశోర్, రజాక్ బాషా మిత్రుల సహకారంతో రూ.10వేల విలువజేసే కాపీరైటింగ్ పుస్తకాలు, విద్యాసామగ్రిని 90మంది విద్యార్థులకు సోమవారం అందజేశారు. సహకారం అందించి శేఖర్, మాధవరెడ్డి, అమర్, శివ, వీరేంద్ర, ఫణీష్‌కుమార్, నాగరాజును ఉపాధ్యాయులు అభినందించారు.

రైతులకు అందుబాటులో ఉండాలి

చాగలమర్రి: రైతు సహాయ కేంద్రాల్లో సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ సూచించారు. సోమవారం స్థానిక 3వ ఆర్ఎస్‌కే సిబ్బందితో వ్యవసాయ శాఖకు చెందిన వివిధ కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పీఎం కిసాన్ పథకం లబ్ధిదారులలో 5 శాతం వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాల చెప్పారు. మట్టి నమూనాలను త్వరగా సేకరించాలన్నారు.


చిన్నకంబలూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం


చాగలమర్రిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు


అల్లూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


ఉయ్యాలవాడలో నివాళులర్పిస్తున్న బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, నాయకులు


శిరివెళ్లలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజల గుండెల్లో రాజన్న చెరగని ముద్ర

- మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి
- ఊరూరా వైఎస్సార్ జయంతి


ఆళ్లగడ్డలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గంగుల, నాయకులు, కార్యకర్తలు

ఆళ్లగడ్డ: ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి.. చిత్త శుద్ధితో వాటిని అమలు చేసి.. అర్హులందరికీ అందేలా కృషి చేయడం ద్వారా వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి కొనియాడారు. దివంగత నేత వైఎస్సార్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి లోని వైఎస్సార్ విగ్రహం దగ్గరకు ర్యాలీగా చేరుకుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విజయ డెయిరీ చైర్మన్ ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీపీలు వీరభద్రుడు, వసీం, నాయకులు గంగుల విజయసింహారెడ్డి, బాబూలాల్, గంధం రాఘవరెడ్డి, సింగం వెంకటేశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

రుద్రవరం: మండలంలోని గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు,వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు సోమవారం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఆయన చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

చాగలమర్రి: మాట తప్పని నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్సార్‌సీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్, ఎంపీపీ వీరభద్రుడు అన్నారు. సోమవారం వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని స్థానిక పెద్దమకానం వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ ముల్లా రఫీ, ఉప సర్పంచ్ మహమ్మద్ సోహెల్, గణేష్‌రెడ్డి, వెంకటరమణ,పార్టీ మండల ఉపాధ్యక్షుడు ముల్లా ఖాదర్ బాషా, పెయింటర్ రఫీ, రామిశెట్టి శ్రీనివాసులు, ఎంపీటీసీలు లక్ష్మీరెడ్డి, ఫయాజ్, గౌస్‌పీర్, డి.మన్సూర్, బురాందీన్, షరీఫ్, గేట్ల మాబు, మాబుసున్న, శ్రీనివాసులు గౌడ్ పాల్గొన్నారు.

చర్యకు ప్రతి చర్య తప్పదు..

ప్రజలు అధికారం ఇచ్చింది అభివృద్ధి చేసేందుకు కానీ.. ఓటు వేయలేదని సామాన్యులపై దాడులు చేసేందుకు కాదని మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చిన నేతలు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. అంతేకానీ వైఎస్సార్ విగ్రహాలను, శిలఫలాకాలను ధ్వంసం చేయడం, బెదిరిపులకు పాల్పడటం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలకు ప్రతి చర్య అనేది తప్పకుండా ఉంటుందని హెచ్చరించారు. సమస్యల పరిష్కానికి కృషి చేయాలని హితవు పలికారు.

ఉయ్యాలవాడ : రైతు హృదయాల్లో దివంగత నేత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఆరికట్ల శివరామకృష్ణారెడ్డి, పోచా రాధాకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం వైఎస్సార్ 75వ జయంతిని పురస్కరించుకుని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహానికి అలాగే మండలంలోని అల్లూరు, మాయలూరు, రూపనగుడి గ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్‌లు మేకల ఓబులేసు, దేశం సోమశేఖర్‌రెడ్డి, కూలూరు రామకృష్ణారెడ్డి, నాయకులు పెమ్మిరెడ్డి ఎర్రారెడ్డి, శింగిరెడ్డి విశ్వనాథరెడ్డి, పేరెడ్డి సుబ్బారెడ్డి, దుత్తల చంద్రమోహన్‌రెడ్డి, ఖాతా దస్తగిరిరెడ్డి, పల్లె వెంకటసుబ్బారెడ్డి, కొట్టాల భాస్కర్‌రెడ్డి, ముసాని శివానందరెడ్డి పాల్గొన్నారు.


వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ ఆధ్వర్యంలో..

శిరివెళ్ల: మండలంలో సోమవారం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శిరివెళ్ల, గోవిందపల్లె, యర్రగుంట్ల, వెంకటాపురం, వీరారెడ్డి పల్లె, కోటపాడు, బోయలకుంట్ల, మహదేవపురం, జీనేపల్లె, చెన్నూరు, వనికినిదిన్నె, కామినేనిపల్లెలో గ్రామాల్లో ఆయన విగ్రహాలు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించి సేవలను కొనియాడారు. వైఎస్సార్‌సీపీ జిల్లా, మండల అధ్యక్షులు బి.అబ్దుల్ సలాం, ఇందూరి ప్రతాప రెడ్డి, ఎంపీపీ నాయక్ వసీం, మండల కోశాధి కారి వంకదార సుబ్బసత్యనారాయణశ్రేష్టి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నజీర్, ఇంతియాజ్, సర్పంచులు సా లమ్మ, ప్రసాదరెడ్డి, దూదేకుల ఉశేనిబీ, మందాల శివారెడ్డి, జింకల నాగన్న,పెద్ది రమణయ్య, నరహరి, రఘునాథ రెడ్డి, మేర్వ చిన్న నరసింహారెడ్డి, తిమ్మ రాయుడు,దొర్నిపాటి రఫీ, అన్వర్‌బాషా పాల్గొన్నారు.

దొర్నిపాడు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మండలంలోని గ్రామాల్లో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దొర్నిపాడులో జెడ్పీటీసీ శకుంతల, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బత్తుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. పార్టీ మండల ఉపాధ్యక్షుడు లక్కు చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు ప్రసాద్‌రెడ్డి, వాసుదు, రఫీ, దస్తగిరి, ప్రతాప్‌రెడ్డి, డీలర్ శివుడు, విష్ణువర్ధన్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, నర్సిరెడ్డి, రామకృష్ణ, బత్తుల రాజు, కొండయ్య, శంకర్‌రెడ్డి, మహేష్, శివరామిరెడ్డి, రామనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

గోస్పాడు: మండలంలోని పసురపాడు గ్రామంలో సోమవారం దివంగత సీఎం వైఎస్సార్ జయంతిని వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ ఆళ్లగడ్డ భక్తవత్సల రెడ్డి, సర్పంచ్ గడ్డం లలితమ్మ, బొబ్బిటి దామోదర రెడ్డి, గడ్డం ప్రసాద్ యాదవ్, భీమలింగేశ్వర్ రెడ్డి,చిన్న వెంకటసుబ్బారెడ్డి, శివుడు, ప్రసాదరెడ్డి పాల్గొన్నారు .

రాష్ట్రాభివృద్ధికి వైఎస్సార్ కృషి ఎనలేనిది..

బొమ్మలసత్రం: ఉమ్మడి రాష్ట్రాభివృద్ధికి కృషి చేసిన ముఖ్యమంత్రుల్లో వైఎస్సార్‌ది మొదటి స్థానమని మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా కొనియాడారు. సోమవారం వైఎస్సార్ 75వ జయంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. నాయకులతో కలిసి కేక్ కట్‌చేసి ఒకరికొకరు తినిపించుకుని శ్యామ కాలువ సర్కిల్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, డాక్టర్లు రాకేష్‌రెడ్డి, శశికళారెడ్డి, నాయకులు కల్లూరి రామలింగారెడ్డి , కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నంద్యాల మండల గ్రామాల్లో

నంద్యాల(అర్బన్): మండలంలోని గ్రామాల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి నివాళులర్పించారు. కానాల, అయ్యలూరు, చాబోలు, పెద్దకొట్టాల, పోలూరు, పాండురంగాపురం గ్రామాల్లోని వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. కానాల సర్పంచ్ బావమ్మ, ఎంపీటీసీ రంగారావు, నాయకులు జగదీశ్వరరెడ్డి, దూదేకుల కాశీం, ధనుంజయరెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, మేఘనాథరెడ్డి, నాగన్న, అల్లూరయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

వైఎస్సార్ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజశేఖర్‌రెడ్డి సేవలను గుర్తు చేసుకున్నారు. నాయకులు ఊకొట్టువాసు, ఎస్‌వైడీ ప్రసాద్, రఫీ, బాలయ్య, ఆనందరావు, చాంద్, బాలకృష్ణ పాల్గొన్నారు.

నంద్యాల(అర్బన్): పట్టణ శివారులోని ఎస్సార్బీసీ కాలనీలోనున్న పరివర్తన లైఫ్ సెంటర్‌లో సోమవారం వైఎస్సార్‌సీపీ యూకే కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ యూకే, యూరప్ కమిటీ సభ్యులు అనంతరాజు పరదేశి, డాక్టర్ ప్రదీప్‌రెడ్డి చింత, ఓబులరెడ్డి సహకారంతో లైఫ్ సెంటర్ చిన్నారులకు రూ.1.20 లక్షల విలువజేసే మంచాలు, ఫ్రిజ్‌లు, దుస్తులు, రగ్గులు అందజేశారు. జేసీఎస్ టౌన్ కన్వీనర్ సన్నల సాయిరాంరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు దాల్‌మిల్ అమీర్, రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు డాక్టర్ శశికళారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అనంతరాజు పరదేశి, డాక్టర్ ప్రదీప్‌రెడ్డి చింత వైఎస్సార్ సేవలను కొనియాడారు.

నంద్యాల(వ్యవసాయం): వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి రాష్ట్ర లీగల్‌సెల్ కార్యదర్శి పెద్ది శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు రామసుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు ప్రతాప రెడ్డి నివాళులర్పించారు. న్యాయవాదులు ముక్కర రెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు కృష్ణారెడ్డి, ఓబులరెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస పాల్గొన్నారు.


వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ పోచా, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, నాయకులు


దొర్నిపాడులో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకుంటున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


పసరుపాడులో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


కానాలలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం


లైఫ్ సెంటర్‌లోని బాలలకు మంచాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పారిశుద్ధ్యంపై జాగ్రత్తలు తీసుకోండి

రుద్రవరం: గ్రామాల్లో తాగునీరు,పారిశుద్ధ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని ఈఓపీఆర్డీ శ్రీనివాసశర్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రమోద్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వర్షాలు కురుస్తుండటంతో నీరు నిల్వ ఉండి దోమల వ్యాప్తి అధికమవుతుందని తద్వారా ప్రజలు రోగాల బారిన పడే అవకాశముందన్నారు. అలాగే పైప్‌లైన్‌లు లీకేజీలు, నీరు కలుషితం కాకుండా చూసుకోవాలని చెప్పారు.

స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు అరికట్టాలి


మంత్రికి సమస్యలు వివరిస్తున్న సీఐటీయూ నాయకులు, వర్కర్లు

నంద్యాల(న్యూటౌన్): స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించి రాజకీయ వేధింపులను అరికట్టాలని సీఐటీయూ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శి ఏసురత్నం, నాగరాజు, వీఓఏ రాష్ట్ర కోశాధికారి మిట్నాల తిరుపతయ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం, ఆశా వర్కర్లు, వీఓఏలు, ఫీల్డ్ అసిసెంట్లపై రాజకీయ వేధింపులు ఆపాలని విజ్ఞప్తి చేశారు. స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలతో పాటు ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలు కల్పించాలన్నారు. సెంట్రల్ వేర్‌హౌస్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు పనులు కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. గౌస్, లక్ష్మణ్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి నిర్మలమ్మ, శివమ్మ పాల్గొన్నారు.

పరామర్శ


గంగన్నను పరామర్శిస్తున్న గంగుల బిజేంద్రారెడ్డి

చాగలమర్రి: మండలంలోని గొడిగనూరు గ్రామంలో టీడీపీ కార్యకర్తల దాడిలో గాయపడిని వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుడు పూజనబోయిన గంగన్నను మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సోమవారం పరామర్శించారు. అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల జగనన్న పాలనలో రాష్ట్రంలో ప్రజలు శాంతియుతంగా జీవనం సాగించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దాడులు, కూల్చివేతలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ స్థానిక నాయకులు ఉన్నారు.

నీట్ పై ప్రభుత్వం స్పందించాలి

నంద్యాల(న్యూటౌన్): నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు కోరారు. సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ రాజకుమారికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ ఒకే పరీక్షలో 67మందికి ఫస్ట్ ర్యాంకులు ఎలా వస్తాయని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యార్థిని చితకబాదిన ఎంపీపీ స్కూల్ టీచర్ ప్రమీలను సస్పెండ్ చేయాలని ప్రజాసమస్యల పరిష్కార వేదికలోడెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం, రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ నాయకులు రాజునాయుడు, దివాకర్ డీఈఓ సుధాకర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

హెల్మెట్ తప్పనిసరి

నంద్యాల(వ్యవసాయం): ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మూడవ అదనపు జిల్లా జడ్జి వాసు తెలిపారు. సోమవారం స్థానిక కోర్టు ఆవరణలో రోడ్డు ప్రమాదాల నివారణపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. జడ్జి మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో ప్రాణాపాయం నుంచి కాపాడుకోవచ్చన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇచ్చేముందు ప్రమాదాల గురించి వారికి వివరించి హెల్మెట్ ధరించేలా చూడాలని, అలాగే.. బీమా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండల లీగల్ అధికారులు శేఖర్, ఉమ పాల్గొన్నారు.

నీటి సమస్యను పట్టించుకోరా?

దొర్నిపాడు: పాఠశాలలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించరా? అని విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక జెడ్పీ పాఠశాలలో ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు గొంతుపడి అవస్థలు పడుతున్నారని, ఇంటి నుంచి బాటిళ్లలో తెచ్చుకునే నీరు మధ్యలోనే అయిపోతే తినే సమయంలో నీరుండటం లేదని హెచ్ఎం శ్రీనివాసరావు వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. 700కు పైగా విద్యార్థులు రోజూ ఇళ్ల వద్ద నుంచి బాటిళ్లతో నీటిని తెచ్చుకోవడం ఏంటని ప్రశ్నించారు. అలాగే మరుగుదొడ్లల్లో కూడా తగిన నీరు లేక బాలికలు ఇబ్బంది పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. పాఠశాలలో ఫిల్టర్లు మరమ్మతులకు గురయ్యాయని వెంటనే తయారు చేసి ఇబ్బంది లేకుండా చూస్తామని హెచ్ఎం చెప్పారు. స్థానికులు శ్రీధర్‌శర్మ, రమణారెడ్డి, సుబ్బరాయుడు, రవి ఉన్నారు.


హెచ్ఎంతో మాట్లాడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

కొలువుదీరిన లాల్‌స్వామి


చిన్నమకానంలో కొలువుదీరిన లాల్‌స్వామి పీరు

చాగలమర్రి: మొహర్రం సందర్భంగా స్థానిక చిన్నమకానం వీధిలో లాల్‌స్వామి పీరును సోమవారం రాత్రి కమిటీ సభ్యులు కొలువుదీర్చారు. ఈనెల 16వ తేదీన లాల్‌స్వామి పీరును దివిటీల వెలుగులో, 17న మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఊరేగిస్తారు. 20న జియారత్ కార్యక్రమంతో పూజలు ముగుస్తాయని కమిటీ అధ్యక్షుడు ముల్లా జిలానీ, ఉపాధ్యక్షులు చక్రం షబ్బీర్ చెప్పారు. ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ రమణయ్య తెలిపారు.

రుద్రవరం: మండలంలో మొహర్రం పూజలు మొదలయ్యాయి. ఆదివారం నెలవంక కనిపించడంతో చావిళ్ల నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు. సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో చావిళ్లను సిద్ధం చేయించారు. ఇందులో భాగంగా స్థానిక మూడు పీర్ల చావిళ్లను ముస్తాబు చేశారు.

తలారి రంగయ్య అరెస్ట్ అన్యాయం

నంద్యాల(అర్బన్): మాజీ ఎంపీ తలారి రంగయ్యను అరెస్ట్ చేయడం అన్యాయమని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పులికొండన్న అన్నారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు.కల్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం మలయనూరు గ్రామ కార్యకర్తలను కలిసేందుకు వెళ్తున్న మాజీ ఎంపీని పోలీసులు అరెస్ట్ చేయడం దారుణమన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

చాగలమర్రి: అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఎస్‌టీయూ కృషి చేస్తుందని రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శివశంక్ తెలిపారు. సోమవారం చాగలమర్రి, చిన్నవంగలి, చింతలచెరువు, పెద్ద వంగలి, బాలుర, బాలికల ఉన్నత, ప్రాథమిక, కేజీబీవీ విద్యాలయాల్లో యూనియన్ సభ్యత్వ నమోదు చేయించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాయకులు నారాయణ రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, సురేషప్పా, ఐడి కృష్ణ శాస్త్రి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ సాధిస్తాం

నంద్యాల(అర్బన్): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ సాధించి తీరుతామని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బెనర్జీ మాదిగ తెలిపారు. ఎమ్మార్పీఎస్ 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం మాదిగ పేటలో యువకులతో రక్తదాన శిబిరం నిర్వహించారు. డాక్టర్ దస్తగిరి, విష్ణుమాదిగ, వెంకటేశ్వర్లు మాదిగ, శివలింగం పాల్గొన్నారు.

స్టూడెంట్ కిట్ అందించాలి


మాట్లాడుతున్న ఏఎంఓ లలితమ్మ

దొర్నిపాడు: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి స్టూడెంట్ కిట్ అందించాలని ఏఎంఓ (అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్) లలితమ్మ సూచించారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ ఇంకా విద్యార్థులకు ఏవైనా తక్కువగా వచ్చి ఉంటే తెలియజేయాలని చెప్పారు. నూతన అడ్మిషన్లు, విద్యార్థుల సంఖ్యపై ఎంఈఓ రామచంద్రయ్యతో ఆరా తీశారు. పాఠశాలకు నాలుగు ఐఎఫ్‌పీ ప్యానల్స్ తక్కువగా ఉన్నాయని హెచ్ఎం శ్రీనివాసరావు ఆమె దృష్టికి తీసుక రాగా వెంటనే తెప్పిస్తానని హామీ ఇచ్చారు.